# మనతోనే జనం..
# మనదే విజయం

## పినపాక బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రేగా కాంతారావు

బూర్గంపహాడ్/మణుగూరు టౌన్, అక్టోబర్ 19: 'కేసీఆర్ ప్రభుత్వ పథకాలకు, పార్టీ మేనిఫెస్టోకు ప్రజలంతా ఆకర్షితులవుతున్నారు. కాంగ్రెస్, ఇతర పార్టీల వారు కూడా మనవైపు వస్తున్నారు. ప్రజలంతా మనతోనే ఉన్నారు. మనమే విజయం సాధించబోతున్నాం' అని, పినపాక బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. బూర్గంపహాడ్ మండలంలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామ ఎస్సీ కాలనీలో కాంగ్రెస్, ఇతర పార్టీలకు చెందిన 100 కుటుంబాలు, మణుగూరులోని రాజుపేట గ్రామంలో 120 కుటుంబాలు గురువారం రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరాయి. వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ..


పార్టీలో చేరిన వారితో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

కేసీఆర్ ప్రభుత్వ పథకాలు, పనులు, కార్యక్రమాలకు ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో రేగా గెలుపునకు కృషి చేస్తామన్నారు. రేగా మాట్లాడుతూ.. అభివృద్ధి-సంక్షేమం అనేవి కేసీఆర్‌కు రెండు కళ్లలాంటివని అన్నారు. పార్టీలో చేరిన వారికి ఎప్పటికీ సముచిత స్థానం ఉంటుందన్నారు. పార్టీలో చేరిన వారంతా బీఆర్‌ఎస్ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, సర్పంచ్ భూక్యా శ్రావణి, ఉప సర్పంచ్ ఎడమకంటి ఝాన్సీ, నాయకులు ఎడమకంటి సుధాకర్‌రెడ్డి, సానికొమ్ము శంకర్‌రెడ్డి, మొండెద్దుల వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కరకగూడెం: కరపత్రాలు పంచుతున్న నాయకులు


పినపాక: బయ్యారంలో ఇంటింటి ప్రచారం


పినపాక: జానంపేటలో ఇంటింటి ప్రచారం


సారపాక: ప్రచారం చేస్తున్న నాయకులు

# గెలుపే లక్ష్యంగా..

బూర్గంపహాడ్, అక్టోబర్ 19: విరామం లేదు.. విశ్రాంతి లేదు. ఆ 'గులాబీ' సైనికులు అందరూ ఒక్కటిగా, గెలుపు ఒక్కటే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. పినపాక బీఆర్‌ఎస్ అభ్యర్థి రేగా కాంతారావును మరోసారి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు వారంతా కంకణం కట్టుకున్నారు. ఎన్నికల 'సమరం'లో అవిశ్రాంత 'యోధులు'గా శ్రమిస్తున్నారు. ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బూర్గంపహాడ్‌లో గురువారం ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిశారు. బీఆర్‌ఎస్ మేనిఫెస్టోలోని అంశాలతోపాటు నియోజకవర్గవ్యాప్తంగా రేగా చేసిన అభివృద్ధిని, రాష్ట్రంలో అమలవుతున్న పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రేగాను గెలిపించాలని అభ్యర్థించారు. నాయకులు తోకల సతీష్, సాదిక్ పాషా, సాబీర్‌పాషా, సోహెల్ పాషా, భూపెల్లి నర్సింహారావు, జక్కం సర్వేశ్వరరావు, కుమ్మరపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కరకగూడెం, అక్టోబర్ 19: కరకగూడెంలో గురువారం బీఆర్‌ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు రావుల సోమయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కొంపెల్లి పెదరామలింగం, చిట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పినపాక, అక్టోబర్ 19: మండలంలోని ఏడూళ్ళబయ్యారం, జానంపేట గ్రామాల్లో గురువారం బీఆర్‌ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. భద్రయ్య, కామేశ్వరరావు, మహేష్, జహంగీర్, పప్పుల వెంకటరెడ్డి, వేణురాజు, సర్వేశ్వరరావు, సుధాకర్, రాంబాబు పాల్గొన్నారు.

సారపాక, అక్టోబర్ 19: రేగా కాంతారావును గెలిపించాలని కోరుతూ బీఆర్‌ఎస్ నాయకులు గురువారం సారపాక, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తిరుపతి ఏసోబు, చుక్కపల్లి బాలాజీ, బాలి శ్రీహరి, బిత్ర సాయిబాబా, భూక్యా కృష్ణ, దాసరి వెంకటరమణ, పంగి సురేష్, నాగ్ సురేష్, నాగ్ రవి, రెడ్డిపోగు రవి, జీనుగు దాసు, దేవుళ్ల గురవయ్య, భూక్యా భద్రు, నాగ్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ నాయకుల నివాళి

అశ్వాపురం, అక్టోబర్ 19: స్థానిక కాలువబజార్‌కు చెందిన రైతు కేసాని కుమారస్వామి అనారోగ్యంతో మృతిచెందాడు. మృతదేహాన్ని బీఆర్‌ఎస్ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు సందర్శించి నివాళులర్పించారు. కంచుగట్ల వీరభద్రం, సూదిరెడ్డి గోపిరెడ్డి, గద్దల రామకృష్ణ, చుంచు రామ్మూర్తి, ఎండీ జిలాని, మడిపల్లి రమేష్, మామిడాల శివ, కొమ్ము రాంబాబు, నరేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

కరకగూడెం, అక్టోబర్ 19: మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన పసల లక్ష్మణరావు (49) అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. మృతదేహాన్ని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సోమయ్య, నాయకులు అత్తె సత్యనారాయణ, బత్తిని సీతయ్య, మొగిలిపువ్వు వెంకన్న, ప్రవీణ్ సందర్శించి నివాళులర్పించారు. కుటుంబీకులను పరామర్శించారు.

## ప్రభుత్వాసుపత్రిలోనే ప్రసవాలు జరగాలి

కారేపల్లి, అక్టోబర్ 19: గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరుపుకోవాలని పేరుపల్లి సెక్టార్ సూపర్‌వైజర్ బి.విజయకుమారి కోరారు. సెక్టార్ పరిధిలోని గ్రామాల్లో గురువారం పర్యటించిన ఆమె.. గర్భిణుల ఇళ్లకు వెళ్లి గర్భం దాల్చినప్పటి నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. సాధారణ ప్రసవం కొరకు వైద్యసిబ్బంది పర్యవేక్షణలో వ్యాయామాలు చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరుపుకోవాలన్నారు.


అమ్మవారికి పూజలు చేస్తున్న రేగా కాంతారావు

## అమ్మవారికి పూజలు

సారపాక, అక్టోబర్ 19: సారపాకలోని ముత్యాలమ్మపేట, గాంధీనగర్ ఏరియాల్లో శ్రీదేవీ శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా అమ్మవార్లకు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆలయ మర్యాదలతో ఆయనను ఆహ్వానించారు. ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందించారు. కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఘన విజయం సాధించాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఆయనను ఉత్సవ కమిటీల నిర్వాహకులు సత్కరించారు. సారపాకతోపాటు మండలంలోని ఇరవెండి, మోతే పట్టీనగర్, కోయగూడెం, తాళ్లగొమ్మూరు పంచాయతీల్లో శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఐదోరోజు గురువారం కొనసాగాయి. సారపాకలోని గాంధీనగర్ వద్ద కనకదుర్గమ్మ అమ్మవారిని శ్రీలలిత త్రిపురసుందరీదేవి అవతారంలో అర్చకులు అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అర్చకరులు నవగ్రహ హోమం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. సాకేతపురి వర్తక సంఘం, బసప్ప క్యాంప్ మండపాల్లో కనకదుర్గమ్మ అమ్మవార్లకు వేద పండితులు ప్రత్యేక పూజలు చేశారు.

## మహాచండి అలంకరణలో అమ్మవారు

మణుగూరు టౌన్, అక్టోబర్ 19: మణుగూరులోని సూర్యనగర్, ఓసీ-2, గాయత్రీదేవి ఆలయాల్లో అమ్మవారు మహాచండి అలంకరణలో గురువారం భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## బీటీపీఎస్‌లో బతుకమ్మ వేడుక

మణుగూరు టౌన్, అక్టోబర్19: మణుగూరులోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్)లో ఉద్యోగినులు గురువారం బతుకమ్మ వేడుక నిర్వహించారు. సీఈ బిచ్చన్న నాయక్ అధ్వర్యంలో జరిగిన ఈ సంబురంలో అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## అసాంఘిక శక్తులను రానీయొద్దు


గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ శివప్రసాద్

పినపాక, అక్టోబర్ 19: అసాంఘిక శక్తులను దగ్గరకు రానీయొద్దని, వారికి ఆశ్రయం ఇవ్వొద్దని వలస ఆదివాసీలను ఈబయ్యారం సీఐ సీహెచ్ శివప్రసాద్ కోరారు. ఆయన గురువారం పోలీస్ సిబ్బందితో కలిసి వలస ఆదివాసీ గ్రామమైన ఎర్రగుంటను సందర్శించారు. అక్కడి గ్రామస్తులతో మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి బతుకుదెరువు కోసం ఇక్కడికి వచ్చి అడవుల్లో నివసిస్తున్న వలస ఆదివాసీలు ప్రశాంతంగా జీవించాలని కోరారు. గ్రామాల్లోకి ఎవరైనా సంఘ విద్రోహ శక్తులు వస్తే దగ్గర్లోని పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. సంఘ విద్రోహులకు ఆశ్రయం కల్పించినట్లు తెలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వలస ఆదివాసీలు తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## నిరుపేదకు ఆర్థిక సాయం

అశ్వాపురం, అక్టోబర్ 19: మండలంలోని నెల్లిపాక గ్రామానికి చెందిన నిరుపేద తడికల చంద్ర.. గుండె సంబంధ వ్యాధితో బాధపడుతున్నాడు. అతడి వైద్య ఖర్చులకు గౌతమి స్ఫూర్తి ఫౌండేషన్ బాధ్యుడు కె.సోమయ్య గురువారం రూ.10వేలు అందించారు. చంద్ర, ఆయన కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎం.ప్రదీప్, నారాయణరాజు, గొర్రెముచ్చు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.